



# కరపత్రం

SINCE 2014

ఆదివారం నవంబర్ 02 2025 సంపుటి : 2 సంచిక : 30 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్




# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

**హైదరాబాద్,నవంబరు1**
తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ,నవంబర్1**
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.



## మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ

- ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ
- ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగలేదు... ఆగదు కూడా
- ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ డైవర్షన్ డ్రామా
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2 లో



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**హైదరాబాద్,నవంబరు1.**
ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం
- ఐదేళ్ల మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర
- బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం
- కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్



**హైదరాబాద్,నవంబర్ 1 :**
అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్ల మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు.

2 లో




## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### ముంబైకి దారిమళ్లించిన పైలట్

**హైదరాబాద్,నవంబర్1 :**
ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది.

## కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

- ♦ దేశానికి గౌరవం తెచ్చిన ఘనత నాది
- ♦ నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్



**హైదరాబాద్,నవంబర్1 :**
కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు.తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను టార్గెట్ చేసిందని ఆరోపించారు.

2లో..



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

- అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన
- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,నవంబర్ 1 :**
అహనా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు..

2లో..

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

- » కాంగ్రెస్‌ంది ముందునుంచీ ఇదే ధోరణి
- » ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 1 :**
పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు



**హైదరాబాద్,నవంబర్ 1:**
ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది.ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

## ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

### గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 1 :**
ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

## కెటిఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

- » ఆయనపై ఇసి సుమోటో కేసు పెట్టాలి
- » అక్రమ సంపాదనతో కెటిఆర్‌లో అహం
- » జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
- » మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా



02

**హైదరాబాద్,నవంబర్ 1 :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారన్ని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

మొదటిపేజీ తరువాయి

మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి

శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించానని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# పాక్‌కు అనుకూలంగాసిఎం వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

మొదటిపేజీ తరువాయి

ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# కెటిఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు.అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.

# మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజార్టీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పని చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం మాపై తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలివాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఇప్పుడు కొత్త డైవర్షన్ డ్రామాకు తెరదీశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తమకు అనుకూలంగా వక్రీకరించుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఏ ఒక్క ప్రధాన సంక్షేమ పథకాన్ని రద్దు చేయలేదని, ఆపలేదన్నారు.

అలాంటి ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి యుద్ధం చేసి గెలిచిన చక్రవర్తిలా ఫీల్ అవుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేను రాజు కాదు అని ప్రజల సొమ్ముకు ధర్మకర్త మాత్రమే అని ఇప్పటికే ఎన్నోసార్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ఈ విషయంలో మా చిత్తశుద్ధిని శంకించే అర్హత బీఆర్ఎస్ కు గానీ బీజేపీకి గానీ లేదన్నారు.

ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని, జరగనివ్వమన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించే ముందు, పేదలకు పునరావాసం కల్పించాకే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అధికారుల అత్యుత్సాహాన్ని సహించమన్నారు.

ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరారు. ప్రతిపక్షాల జూటా మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా ముందుకెళ్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టి.ఎం.ఆర్.పి.ఎస్, ఉస్మానియా యూనివర్సిటీ టీజీఆర్ఎస్ఏ తదితర 9 దళిత సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యేలు విజయ రామరావు, మక్కన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం

నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం మిట్టాపూర్ శివారులో గుర్తుతెలియని మహిళ దారుణ హత్యకు గురైంది. మృతదేహానికి తల లేదు, చేతుల వేళ్లు సగం వరకు తెగి ఉన్నాయి. మహిళ మృతదేహాన్ని బాసర ప్రధాన రహదారి పక్కన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మహిళ వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహం వివస్త్రగా ఉండటంతో అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. వేరే ప్రాంతంలో చంపి ఇక్కడ పడేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని పోలీసు కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

## క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

: శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# తొక్కిసలాట ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

## కూటమి ప్రభుత్వ వైఫల్యంగా విమర్శలు

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం.. మీడియాలో సమాచారం మేరకు 10 మంది వరకు మరణించారని తెలుస్తోంది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి.. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు.. అలాగే, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు.. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటి వరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది అని జగన్ అన్నారు.ఇక, ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది అని మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు. పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది అని విమర్శించారు. ఇకనైనా కళ్లుతెరిచి తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు.

# 14 నెలల్లో 1200 డెలివరీలు

- సహజ కాన్పులు 349
- గత నెల అక్టోబర్లో 105 డెలివరీలు
- వైద్యులను అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ పెంచలయ్య



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య శనివారం అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో గత నెల అక్టోబర్లో 105 కాన్పులు జరిగాయని, గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు 1200 కాన్పులు జరగగా, అందులో 349 సాధారణ కాన్పులు ఉన్నాయని వెల్లడించారు. గైనకాలజిస్ట్ డాక్టర్లు, మత్తు వైద్యులను, కాన్పుల వార్డు సిబ్బందిని, పిల్లల వైద్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వైద్యులు లేని సమయంలో గైనిక్ వైద్యులను కేటాయించి సహకరించిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆసుపత్రి కి అవసరం అయిన దాదాపు కోటి ఎనభై లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ పిలుపు ఇచ్చారు.

## సాయి మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 01**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు జమ్మికుంట పట్టణ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆశ్రమంలో గల ముళ్ళ పొదలు, కంపచెట్లు, అక్కరకు రాని చెట్ల మొదళ్లను, తదితర చెత్తాచెదారాన్ని ప్రోక్లైనేర్,,బ్లేడ్ బండి వాహనాలను పంపించి ఎన్నోసార్లు దివ్యాంగ పిల్లలకు ఇబ్బంది లేకుండా చేయించారు. ఆశ్రమానికి ఎప్పుడంటే అప్పుడు బ్లీచింగ్ పౌడర్ కూడా సమకూరుస్తున్నారు.ఆశ్రమంలో పాములు,,తేళ్లు,,జర్రులు,తదితర పురుగు, బూసి లేకుండా ఆశ్రమాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ కి, మా మానసిక వికలాంగుల పిల్లల తల్లిదండ్రుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే ఇట్టి విషయంలో అనునిత్యం మాకు సహకరిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ అధికారి బోళ్ల సదానందం కి, ప్రోక్ లైనర్ డ్రైవర్ రాజేష్ కి,,బ్లేడ్ బండి డ్రైవర్ నరేందర్ కి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము





## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నషా ముక్తి భారత్ అభియాన్ రంగోలి.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 1**




వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో “ నశా ముక్త్ భారత్ అభియాన్” ఏర్పాటుచేసి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని రంగోలి పోటీలు నిర్వహించబడిందనీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించడం , ఆరోగ్యకరమైన, వ్యసన రహిత జీవన శైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సమాజంలో మత్తు పదార్థాల ప్రమాదాలను ప్రతిబింబించే అందమైన, సందేశాత్మక రంగోలీలు రూపొందించారు అని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి దనపురి సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ , ఏ సి ఓ బి సంపత్ కుమార్, ఏవో బండి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దనపురి సాగర్ , బి మహేష్, ఎన్ శ్రీనివాస్ విద్యార్థుల పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి ఆహ్వానం

**కరపత్రం ప్రతినిధి అందోలు**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మద్విరాజ్ వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ ఏకైక బ్రహ్మంగారిమఠం గా విరజిల్లుతున్న జోగిపేట లో బ్రహ్మంగారి జయంతి మహోత్సవ కార్యక్రమానికి సమస్త జనబాంధువులు, బ్రహ్మంగారి భక్తులు, మఠం అభివృద్ధి దాతలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని గౌరమ్మ అన్నారు.



# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 1**
ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జన్మదినం పూర్కరించుకొని పల్లు సేవా కార్యక్రమాల తో పాటు నాచారం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడైనటువంటి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు అనంతరం నాచారం దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మునుమందు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని ఆయన మునుముందు రాజకీయంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని నిత్యం ప్రజా సేవ కోసమే తన జీవితం అంకితం అయ్యే విధంగా మెదక్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్న ఆయనను మెదక్ నియోజకవర్గ ప్రజలే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల దీవెనలు కలకాలం ఉండే విధంగానే ఉమ్మడి జిల్లా ప్రజలు ఉన్నారని ఆయన రాజకీయ చరిత్రలోనే మొత్తం లేని మహారాజుగా ఎదగాలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు ఎదగాలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు,మహిపాల్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనారు.




# మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో చరవాణి లు పోగొట్టుకున్న బాధితులకు తిరిగి అందజేసి మీడియా సమావేశాన్ని నిర్వహించి

**- పాపన్నపేట పోలీస్ శాఖ సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 1**
మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ శనివారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా 30 మొబైల్ ఫోన్‌లను విజయవంతంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదుల మేరకు, పోలీసు బృందం సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆయా ఫోన్‌ల ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేయగా, విచారణలో 30 ఫోన్‌లు వివిధ ప్రాంతాల్లో వినియోగంలో ఉన్నట్లు గుర్తించగలిగారు. సీఈఐఆర్ సమాచారాన్ని ఆధారంగా తీసుకొని, పోలీసు బృందం తక్షణ చర్యలు తీసుకొని ఆ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన ఈ 30 మొబైల్ ఫోన్‌లను శనివారంరోజు బాధితులకు అందజేశారు. వీటి అంచనా విలువ సుమారు రూ. 5 లక్షలు. ఇప్పటివరకు పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 381 మొబైల్ ఫోన్‌లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేశామని అదనపు ఎస్పీ తెలిపారు.ప్రజలు తమ మొబైల్ ఫోన్‌ల ఐ ఎం ఈ ఐ నంబర్లను భద్రపరచుకోవాలని, ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌నుసంప్రదించాలని సూచించారు.ఈ మొబైల్స్ రికవరీ లో కృషి చేసిన పాపన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కానిస్టేబుల్ నానుసింగ్ (PC-807) ని అదనపు ఎస్పీ మహేందర్ ప్రత్యేకంగా అభినందించారు. వారి అంకితభావం, కృషి ఈ విజయానికి మూలాధారం అని పేర్కొన్నారు. అలాగే, ఈ మొబైల్ రికవరీ లో పాల్గొన్న ఇతర సిబ్బందిని ఆయన ప్రశంసించారు.




# కరీంనగర్ నారాయణ హై స్కూల్ లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబరు 1**
పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థ అయిన నారాయణ హైస్కూల్లో విద్యా సంవత్సరంలోని టర్మ్ -1 ముగింపునకు అనుసంధానంగా విద్యార్థి కేంద్రీత విద్యకు నూతన నాందిగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందనీ ఏటీఎం అన్నం చైతన్య రావు తెలిపారు. కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, ప్రాముఖ్యతని ప్రిన్సిపల్ ఎల్లాల భాస్కర్ రెడ్డి వివరిస్తూ విద్యార్థులు టర్మ్-1 లో నేర్చుకున్న పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల సమక్షంలో యొక్క చదువు సాధనను తామే ప్రదర్శించే కార్యక్రమంగా పేర్కొన్నారు. స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని , భవిష్యత్తులో సమాజంలో ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారియొక్క అవగాహన,ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ , ప్రెసెంటేషన్ నైపుణ్యాలన్నీ ఆచరణలో చూపించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. నారాయణ స్కూల్ లో జరిగే ఇటువంటి ఆవిష్కరణత్మక కార్యక్రమాలు తమ పిల్లలలో మెరుగుపడుతున్న విద్యాభివృద్ధికి ఇది ఒక శాస్త్రీయ నిదర్శనంగా నిలుస్తుందని మేధావి వర్గాలకు చెందిన తల్లిదండ్రులు నారాయణ విద్యా సంస్థలను కొనియాడారు.
కార్యక్రమంలో తెలంగాణ నారాయణ విద్యాసంస్థల యొక్క జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణారెడ్డి, కోఆర్డినేటర్ రవళి ,వైస్ ప్రిన్సిపల్ శిరీష,శ్వేత, ఏడి సంపత్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం ఏర్పాటు చేసిన నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 1**
హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద జరిగిన షెడ్యూల్ 9 ద్వారా /bc బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యం గారి ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమం లో పాల్గొని మద్దతు పలికిన మంథని మాజీ శాసన సభ్యులు పుట్ట మధుకర్ గారు.
ఇట్టి కార్యక్రమం లో పుట్ట మధుకర్ గారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అధికారం వచ్చే వరకు అబద్దాలు చెప్పి, అధికారం వచ్చాక మేము బీసీ రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాము కేంద్రం లో ఉన్న %BJP% ప్రభుత్వం ఒప్పుకోవడం లేదని 22 నెలల నుండి అబద్దాల తో కాలయాపన చేస్తున్నారు అని ఏద్దేవా చేశారు. ఈ అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కోసం 9 వ షెడ్యూల్ లో చేరిపించక పోతే రాబోయే రోజులు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ కనుమరుగయ్యే ది ఖాయమని తెలియ చేశారు. ఇట్టి కార్యక్రమం లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారితో పాటు బీసీ నాయుకులు రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధిని బాధితకుటుంబానికి అందజేసిన ఇల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 1**
మెదక్ జిల్లా శివంపేట మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన సంద్ర రాణమ్మ గారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 58,500/- రూపాయల చెక్కుని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవరెడ్డి యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ పిల్లుట్ల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఇకముందు కూడా ఈ ఆపదన్న మన మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా సాయసాకారులతో మన యువ నాయకుడు శంకరన్న గారి నేతృత్వంలో ఎ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మిడాల దశరథ, పిల్లి శ్రీనివాస్, బొమ్మిడాల శంకర్, పిల్లి మధు, సంద్ర వేణు, నర్సింలు గౌడ్, పెద్దపులి సతీష్, తలారి హనుమంతు, పెద్దపులి రమేష్, మంగలి శ్రీనివాస్, సాలె వెంకటేష్, గుల్లయిగారి రవి, రంగప్ప బాలేష్, మధుసూదన్, మాస్కురి ప్రవీణ్, కనుకుంటా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు...



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా

- డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 14 మందికి జైలు, జరిమానా, 57 మందికి జరిమానాలు
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందు బాబులకు జైలు, జరిమానాలు, 57 మందికి జరిమానాలు విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్,రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో పల్లెరామచందర్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 1**



మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని రేసులో నికార్సైన నాయకుడు మెదక్ జిల్లా రామయంపేట్ పట్టణానికి చెందిన పల్లె రామచందర్ గౌడ్ మెదక్ జిల్లా ప్రజల అందరికీ సూపర చితుడే నాని తెలుసు తన రాజకీయం సర్పంచ్ పదవినుండి మొదలుకొని టిపిసిసి అధికార ప్రతినిధి వరకు ఎన్నో పదవులకు వన్నె తెచ్చిన కాంగ్రెస్ కరుడుగట్టిన నాయకుడు, అందరూ పదవుల కోసం చూస్తుంటారు, కానీ పదవులు అతని కోసం వెంబడిస్తాయి, నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం పల్లె రామచందర్ గౌడ్, కాంగ్రెస్ అంటే పల్లె, రామ్ చందర్ గౌడ్ పల్లె రామచందర్ గౌడ్అంటే కాంగ్రెస్, పార్టీ అని రామచందర్ గౌడ్ చిన్న స్థాయి కార్యకర్తలను కూడా ప్రేమ ఆప్యాయతతో పలకఉంటేరించడం, వారి కష్టసుఖాల్లో ఉంటేపాలు పంచుకోవడం పల్లె రామచందర్ గౌడ్ నైజం, వసూల్ దందాల్ లేవు, అవనీతి రాజకీయాలు లేవు, ఈరోజు ఒక్క పదవి వస్తే రామచందర్ గౌడ్ ని చూసి ఎంతో నేర్చుకోవాలి, బీసీల కోసం ఎనలేని కృషి, గతఏప్రిల్లో జరిగిన బీసీ గర్జన మహాసభలో బీసీలను ఏకం చేసి ఢిల్లీలో గళం విప్పిన నాయకుడు రామ్ చందర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయితే కాంగ్రెస్ కార్యకర్తలకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది, యువ నాయకులు పుట్టుకొస్తారు అధిష్టానం ఆలోచించాలి, వసూల్ రాజాలను పక్కకు పెట్టాలి ఇలాంటి నాయకునికి అధ్యక్ష పదవి ఇవ్వాలని జిల్లా యువత కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదినం సందర్బంగా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు
-కొడకంచి శివప్రసాద్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 1**





మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకల సందర్బంగా ఆయన ముఖ్య అనుచరులు, మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తనయుడు కొడకంచి శివప్రసాద్ గౌడ్ శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కొడకంచి శ్రీనివాస్ గౌడ్, శివగౌడ్ మాట్లాడుతూ పేదల కష్ట, సుఖాలలో పాలు పంచుకుని, ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు భగవంతుని చల్లనిదీవెనలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగామైనంపల్లి రోహిత్ రావు కోరుకుంటున్నట్లు ఆయన రాజకీయాలలో శిఖరాలకు చేరుకోవాలని రానున్న రోజుల్లో ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ అభ్యర్థిగా నిలబడి గెలుపొందిన ఆయనను మెదక్ నియోజకవర్గంలో ఈ గ్రామానికి వెళ్లిన బ్రహ్మరథం పడుతుంది ఆయన చేస్తున్నటువంటి అభివృద్ధి పనులే ఆయనను కాపాడుతాయని అక్క ముందు కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల మండలలు పొందాలని మెదక్ నియోజకవర్గని రానున్న మూడు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేయాలని పట్టు కృషితో ఉన్నారని ఆయన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని ఆయనకు ప్రజల అందాల దండలు ఎన్నో ఉన్నాయని వారు తెలియజేశారు ఈకార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అనుచరులు చిట్కూల నితిన్ రెడ్డి, శశాంక్ రెడ్డి,ప్రదీప్ గౌడ్, ప్రశాంత్, మింటూ, తేజ, సన్నీ, అమిర్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ప్రత్యేక వెండర్ అభివృద్ధి కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 1: ఎస్సి, ఎస్టి మరియు మహిళా ఎంఎస్ఎంఈ అవగాహనకు ప్రత్యేక వెండర్ అభివృద్ధి కార్యక్రమం, వెండర్ మీట్ను ఎన్టీపీసీ పరిపాలన భవనంలో శనివారం నిర్వహించారు. ఎంఎస్ఎంఈల** భవిష్యత్ అభివృద్ధికి దోహదపడే సుస్థిర వ్యాపార అవకాశాలపై చర్చించగా, ఎన్టీపీసీ కాంట్రాక్టులు, ప్రోక్యూర్మెంట్ ప్రక్రియల ముఖ్యాంశాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంత, అన్ని జీఎంలు, విభాగాధిపతులు, విజిలెన్స్ విభాగం ఏజీఎం, సేఫ్టీ విభాగం అధికారి, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. డీజీఎం అబ్దుల్ హసీబ్ అంసారీ, నాగప్రదీప్(సీనియర్ మేనేజర్%-%సింహాద్రి) వర్చువల్గా పాల్గొన్నారు. దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సి.మల్లేశ్, ఎన్ఎస్ఐసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జోనల్



జీఎం వి.సురేష్ బాబు, హైదరాబాద్ అధిపతి ఎస్.సురేష్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఎంఎస్ఎంఈ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సుమతి ఆన్లైన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వెండర్ల రిజిస్ట్రేషన్, ఎన్టీపీసీ గీతంతో ప్రారంభమైంది. ఆ తరువాత సిఅండ్ఎం విభాగం హెడ్ రాకేష్ స్వాగత ప్రసంగం చేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ఎన్టీపీసీ కాంట్రాక్టుల అమలులో భద్రత, నాణ్యత, కాలపట్టిక ప్రాధాన్యతలను వివరించారు. అలాగే ప్రభుత్వ జెమ్ పోర్టల్ ప్రవేశం తర్వాత కొనుగోలు ప్రక్రియ ఎంతగానో పెరిగిందని తెలిపారు. ఎస్సి, ఎస్టి, మహిళా వ్యాపారవేత్తలను ప్రశంసించారు. అనంతరం డీజీఎం శివకుమార్, సీనియర్ మేనేజర్ అమన్ పాండే మాట్లాడుతూ.. కాంట్రాక్టులు, ప్రోక్యూర్మెంట్, స్టోర్స్ ప్రాసెస్లపై సమగ్రంగా వివరించారు. డీజీఎం అబ్దుల్ హసీబ్ వెండర్ ఎన్లిస్ట్మెంట్ పోర్టల్ విధానాలను వివరించారు. జెమ్ ట్రయినర్ సహిల్ శర్మ జెమ్ పోర్టల్ రిజిస్ట్రేషన్, బిడ్ పార్టిసిపేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అలాగే ఎన్ఎస్ఐసీ జోనల్ జీఎం వి.సురేష్ బాబు, హైదరాబాద్ అధిపతి ఎస్.సురేష్, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సుమతి తమ కీలక ప్రసంగాలు చేశారు. ఎన్ఎస్ఐసీ రిజిస్ట్రేషన్, దానికి సంబంధించిన వివిధ పథకాల వివరాలను తెలిపారు.

## బాల్య వివాహా నిరోధక చట్టంపై అవగాహన

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 01:**
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల నందు బాల్య వివాహ నిరోధక చట్టం 2006 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించడం, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా వాటి అర్థాలను వివరిస్తూ,



బేటి బచావో బేటి పడావో, ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత తెలిపారు. 18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు, ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని నినాదాన్ని వివరించారు. 100, 1098, 181, 112, మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడుకేటర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ సమీక్ష

### అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

**కరపత్రం ప్రతినిధివెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 1**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారంశనివారం నాడు నాడుపోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించబడింది. కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారు హాజరై పరేడ్ను సమీక్షించారు. పరేడ్ సందర్భంగా సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం ప్రదర్శన, ప్రతి పోలీస్ సిబ్బంది తమ పనిలో ప్రొఫెషనల్ మానసికతతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పరేడ్లు పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, సమన్వయం, ఫిట్నెస్ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి పోలీస్ అధికారి ప్రజలతో మర్యాద, వినయంతో వ్యవహరించి, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం మరింత పెంచాలని తెలిపారు







నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణ స్పందనతో వ్యవహరించాలని ఆదేశించారు.పరేడ్లో ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్ , సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజా శేఖర్ రెడ్డి బీసీ ఆర్ బి ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , మెదక్ రూరల్ సీఐ జర్జ్ మెదక్ టౌన్ సీఐ మహేష్ ఆర్ఐ శ్రీ రామకృష్ణ , ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం యువతికి డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించిన రవి పటేల్

**కరపత్రం ప్రతినిధి భూపాలపల్లి నవంబర్ 01**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ కొంపెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అలీమ్ పాషా కుమార్తె వివాహానికి డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన జరీనా వివాహానికి టిఆర్పి



పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారికి ఆహ్వానం అందించగా మల్లన్న ఈ కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని రవి పటేల్ నీ ఆదేశించడం జరిగింది మహమ్మద్ సలీం పాషా గత నాలుగు సంవత్సరాలుగా రవి పటేల్ తో క్రియాశీలకంగా తీన్మార్ మల్లన్న టీం నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ వరకు ఒక బాధ్యతగల కార్యకర్తగా పనిచేస్తున్నందుకు తీన్మార్ మల్లన్న అభినందించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని మల్లన్న తెలియజేశారు నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

## రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని

-తుఫాన్ దాటికి తడిసిపోయిన వరి ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు
- వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్

**కరపత్రం ప్రతినిధివెల్దుర్తి మాసాయిపేట, నవంబర్ 1**
మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీలో పలు ప్రాంతాలలో ఏదైతే తుఫాను కారణంగా రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టపోవడం ఎండబెట్టిన వడ్లు నీటిలో తడిచిపోవడం వంటివి జరుగుతున్న విషయం తెలిసిందే శనివారం నాడు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వడ్లు తడిచిపోయిన ప్రాంతానికి వెళ్లడం జరిగింది వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలంటే వడ్లు తడిచిపోయాయి ముక్కిపోయాయి మొలకెత్తాయి అని ఎలాంటి మాయమాటలు చెప్పకుండా రైతుల యొక్క కష్టాన్ని అర్థం







చేసుకొని ఈ వడ్లను కొనుగోలు చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ యువ మోర్చా అధ్యక్షులు ప్రేమ్ పట్టణ మాజీ పట్టణ అధ్యక్షులు బబ్బూరి కృష్ణ మండల ప్రధాన కార్యదర్శులు రామ్ రెడ్డి,సంగసాని రాజు కార్యదర్శి ప్యాటా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం

- రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాశి (కాశీ) క్షేత్రంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణ మహోత్సవం ద్వారా రాజన్న ఆలయ చరిత్రను, తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను దేశవ్యాప్తంగా తెలియజేయడం జరిగిందని ఆలయ ఈవో ఎల్. రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఒన్నారం భాస్కర్, స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్ అర్చకులు పాల్గొన్నారు.